RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...

గురువారం, మే 12 2025 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 241

## మునుగోడులో అమ్మమాట..
# అంగన్‌వాడీ బాట

**మునుగోడు, జూన్ 11 :** మునుగోడు మండల కేంద్రంలోని 2, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీడీపీఓ లావణ్యకుమారి ఆధ్వర్యంలో చిన్నారులు అంగన్‌వాడీ బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శిరీషా, అంగన్‌వాడీ టీచర్లు పి.పద్మ, సీహెచ్ లక్ష్మీ, ఎం.వినోద, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 11 ఏళ్లు, 33 తప్పిదాలు.. మోదీ సర్కార్‌పై మండిపడిన ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 11:** కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా కాంగ్రెస్ పార్టీని విడగొట్టేందుకు మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కుట్ర పన్నిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణానికి సంబంధించి బళ్లారి ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యేలపై ఈడీ దాడులను ఖర్గే బుధవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో ప్రస్తావించారు. ఈడీ దాడుల ద్వారా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను బీజేపీ టార్గెట్ చేసిందని, అయినప్పటికీ మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి చీలికలు తేలేదని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన కేవలం అబద్ధాలు, యువకులను మోసం చేయడానికే పరిమితమైందని ఖర్గే ఆరోపించారు. '11 ఏళ్లలో 33 తప్పిదాలు చేశారు. పార్లమెంటులో కూడా నేను ఇదే మాట చెప్పిన సంగతి అందరికీ తెలుసు. ఓట్ల కోసం అబద్ధాలు చెప్పడం, యువకులను మోసం చేయడం, పేదలను కడగండ్లపాలు చేస్తున్న ఇలాంటి ప్రధానికి నా రాజకీయ జీవితంలోనే చూడలేదు' అని ఖర్గే ఘాటుగా విమర్శించారు. డిప్యూటీ స్పీకర్ మాటేంటి? లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని భర్తీ చేయకుండా ఖాళీగానే ఉంచడంపై ప్రభుత్వాన్ని ఖర్గే నిలదీశారు. ప్రధాన విపక్ష పార్టీకి ఆ పదవి దక్కాల్సి ఉందని చెప్పారు. ఆ ఖాళీని భర్తీ చేయకపోవడం చట్టవిరుద్ధమని, విపక్షాలకు చిన్న పోస్ట్ కుంభకోణానికి సంబంధించికూడా మోదీ ఇవ్వడం లేదని అన్నారు. ప్రజాస్వామ్యం పట్ల ఆయనకు నమ్మకం లేదనడానికి ఇదే నిదర్శమని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మోదీకి లేఖ కూడా రాసినట్టు చెప్పారు.

# కేసీఆర్ కుటుంబంపై రేవంత్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూన్ 11:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఢిల్లీ పర్యటన ముగిసింది. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీపైఅలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రా యాలను రెండు మూడు రోజుల్లో విలేఖ రుల సమావేశం ఏర్పాటుచేసివివరిస్తానని ముఖ్యమంత్రితెలిపారు.

# దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకుంటున్నది : బండి సంజయ్



**తిరుపతి :** దేశమంతా ప్రధాని మోడీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్‌ను కోరుకుంటోందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే ఏపీలో అభివృద్ధి మెరుపు వేగంతో జరుగుతోందని బండి సంజయ్‌అన్నారు. తిరుపతిలో కేంద్ర మంత్రి బండి ఇవాళ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మోదీ 11 ఏళ్ల పాలన విశేషాలను వివరించారు. ఇప్పటికే ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేంద్రం ఇచ్చిందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 4,741 కి.మీ హైవేలను నిర్మించామని వెల్లడించారు. ఆధునీకరిస్తున్నామనిపేర్కొన్నారు. అలాగే రైల్వే బడ్జెట్‌లో ఏపీకి పెద్దపీట వేశామని, భాగంగా.. రాష్ట్రంలోని అనేక రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ఏపీకి 24 లక్షల ఇళ్లను మంజూరు చేశామని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు.

# కెసిఆర్ కు 18 ప్రశ్నలు- అన్నింటికి ఆధారాలతో సమాధానాలు



**హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్‌విచారణ ముగిసింది. దాదాపు 50 నిమిషాల పాటు విచారణ సాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్‌ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ సందర్భ ంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమి షన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయ డానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్‌ఆమో దంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు .బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీం మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు.

## స్వామి వారి దర్శనానికి 18 గంటలు సమయం



**తిరుపతి :** ఓం నమో వేంకటేశాయ తిరుమల సమాచారం11-జూన్-2025లి బుధవారం తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీఉచిత సర్వదర్శనానికి లిఅన్నిలి కంపార్ట్ మెంట్లు నిండి బయట నారాయణగిరి షెడ్ల వరకు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు% ఉచిత సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం టైమ్ స్లాట్ దర్శనానికి సుమారు లి5లి గంటల సమయం.. 300/- ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 4లి గంటల సమయంనిన్న లి10-06-2025లి రోజున స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 80,894లి మంది నిన్న స్వామివారికి తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య లి32,508లి మంది%ొ నిన్న స్వామివారి హుండి ఆదాయం లి4.30లి కోట్లు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ తెలిపింది. సోమ, మంగళవారం రోజుల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తారు. అలాగే బుధ, గురువారాల్లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కేటాయించారు. ఒక్కో ప్రజాప్రతినిధికి సంబంధించి ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతించనున్నారు.

## రైతులకు శుభవార్త.. పది ఎకరాల వరకు ఒకేసారి..
# ఖాతాలో నిధులు విడుదల



**హైదరాబాద్ :** రైతులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుందని సమాచారం. ఇప్పటికే అన్నదాతలు రైతు భరోసా నిధుల కోసం ఎంతో కాలంగా వేచి చూస్తున్నారు. మళ్లీ వానాకాలం వచ్చేసింది. కానీ ఇప్పటి వరకు రైతు భరోసా నిధులు పూర్తి స్థాయిలో అందలేదు. దీనిపై రైతులు అసహనంతో ఉన్నారు. ఇదిలా ఉంటే సర్పంచ్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంది. కచ్చితంగా మరో రెండు నెలల్లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాల్సిందే. లేదంటే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లకు బ్రేక్ పడుతుంది. ఇప్పటికే కేంద్రం నుంచి 2 వేల కోట్ల గ్రాంట్లు పెండింగ్‌లో ఉండగా.. మరో 2 వేల కోట్ల గ్రాంట్లు రావాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితేనే ఇవి విడుదలవుతాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలంటే ప్రభుత్వం ముందు కొన్ని అడ్డంకులున్నాయి. మరీ ముఖ్యంగా రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం ఒకటి కాగా.. ఇక తాజాగా బస్ పాస్ ఛార్జీలను పెంచుతూ చిరుద్యోగులు, విద్యార్థులకు వ్యతిరేక నిర్ణయం తీసుకుంది. పైగా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు కూడా అందరి ఖాతాలో జమ కావడం లేదు. ఇలాంటి తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే.. తీవ్ర వ్యతిరేకతనుపెండింగ్‌లో మూటగట్టుకోవాల్సి వస్తుందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయట. దీనికి పరిష్కారంగా రైతు భరోసా నిధులను ఒకేసారి పూర్తిస్థాయిలో విడుదల చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోందని సమాచారం ప్రభుత్వం .గ్రామ పంచాయతీ పదవీ కాలం ముగిసి చాలా నెలలు అవుతోంది.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్-ఎస్‌సీ) వరుసగా నోటిఫికేషన్లు విడుదల చేస్తోంది. అందులో భాగంగా తాజాగా కేంద్ర ప్రభుత్వంలో వివిధ శాఖల్లోని పలు విభాగాల్లో హిందీ ట్రాన్స్‌లేటర్లు, జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్, జూనియర్ హిందీ సంబంధించిన ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, సీనియర్ ట్రాన్స్‌లేటర్ తదితర గ్రూప్ - బీ నాన్ గజిటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించిన ఎస్ఎస్‌సీ హిందీ ట్రాన్స్‌లేటర్ - 2025 పేరిట నోటిఫికేషన్ విడుదల చేసింది.

# తత్కాల్ బుకింగ్ కోసం కొత్త రూల్
## అలా అయితేనే టికెట్లు.. రైల్వే శాఖ కీలక నిర్ణయం



**ఢిల్లీ:** తత్కాల్ టికెట్లకు సంబంధించి రైల్వే శాఖ మరో కొత్త నిబంధన అమల్లోకి తీసుకురాబోతోంది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్‌లో ఆధార్ అథంటికేటెడ్ వ్యక్తులకే తత్కాల్ టికెట్ బుకింగ్ సదుపాయం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. జులై 1వ తేదీ నుంచి ఈ నిబంధనను అమలు చేయబోతున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు అన్ని జోన్లకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. ఆధార్ అథంటికేటెడ్ కాని వ్యక్తులు జులై 1 తర్వాత తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోలేరు. ఇక, జులై 15 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ బేస్డ్ ఓటీపీ కూడా తప్పనిసరి చేయబోతున్నట్టు రైల్వే శాఖ ప్రకటించింది. రైల్వే శాఖకు చెందిన టికెట్ బుకింగ్ కౌంటర్లలో, ఏజెంట్ల దగ్గర తత్కాల్ టికెట్లు బుక్ చేయాలంటే వ్యక్తుల మొబైల్‌కు వచ్చే ఆధార్ ఓటీపీని చెప్పాల్సి ఉంటుంది. అలాగే ఏజెంట్లకు తత్కాల్ టికెట్ల బుకింగ్ చేసే అవకాశాన్ని తొలి అరగంట ఇవ్వబోమని రైల్వే శాఖ తేల్చి చెప్పింది. అంటే ఏసీ కోచ్ టికెట్లను ఉదయం 10:30 తర్వాత, స్లీపర్ క్లాస్ టికెట్లను ఉదయం 11:30 గంటల తర్వాత మాత్రమే ఏజెంట్లు బుక్ చేయడానికి వీలవుతుంది. ఈ ఆదేశాలకు అనుగుణంగా రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఐఆర్‌సీటీసీ తమ సిస్టమ్స్‌లో మార్పులు చేసుకోవాలని రైల్వే శాఖ సూచించింది. అనధికారిక టికెట్ల బుకింగ్‌ను నిలిపివేయడం కోసమే రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# గిరిజన జాతి మరింత జాగృతం కావాలి



ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్:** గిరిజన జాతి మరింత జాగృతం కావాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాంఅన్నారు. 1961లో నాటి జనాభా గణన సందర్భంగా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పుస్తకాన్ని తెలుగులో ప్రొఫెసర్ జాటోత్ రాజారాం, ఆంగ్లంలో ముదావత్ రామునాయక్ అనువదించారు. '1961లో బంజారా గిరిజనుల జీవనం' పుస్తకాన్ని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు 1961లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. బంజారాల జీవితాన్ని ప్రతిబింబించే ఆనాటి గిరిజనుల జీవన స్థితిగతులపై రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ ను నేటితరాలకు ఉపయోగపడేలా తెలుగులో అనువదించడం అభినందనీయ మన్నారు. గిరిజన జాతి జాగృతం కోసం ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు.

# రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు




**విశాఖపట్నం, జూన్ 11:** పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా తీరాన్ని ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అలాగే రుతుప వనాలు చురుకుగా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న 24 గంటల్లో ఒక మోస్తరు వర్షాలతోపాటు ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. అలాగే బాపట్ల, కృష్ణ, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అయితే కృష్ణాజిల్లాలోని గుడివాడ పట్టణంలో ఇవాళ(బుధవారం) అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే కైకలూరు, మచిలీపట్నం 7, ఏలూరు 6, నూజివీడు, భీమడోలు, రేపల్లెలో 5 సెంటీమీటర్లు, లేపాక్షిలో 4 సెంటీమీటర్లు వర్షపాతం పేర్కొంది.

# దేశంలో కరోనా కలకలం



**ఢిల్లీ:** దేశంలో కరోనా వైరస్ కలకలం రేపుతోంది. గత కొన్నిరోజులుగా అన్ని రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభు త్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీకి ముందు మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పని సరిగా ఆర్టీపీసీఆర్ టెస్టు చేయిం చుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదిస్తో ంది.

# పోడుభూముల రైతులకు దిక్కువరు రేవంత్ రెడ్డి

**అందాలభామలు అన్నం పండించరు రేవంత్ రెడ్డి - అన్నదాతలు అన్నం పండిస్తారు**
**నాడు ఇచ్చిన మాట ఏమైంది పాల్వాయి ?**
**నడవని జోడేడ్లు పాల్వాయి హరీష్, గేడెం నాగేష్**
**యుద్ధవాతవరణంలో కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా**
**పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు ?**
**పోడు భూముల కొరకు ప్రత్యేక చట్టం తీసుకొని రావాల్సిందే**
**రైతులకొరకు అత్యవసర భేటీ ఎందుకు చెయ్యడం లేదు**
**కొత్తగా అడవులను కొట్టకండి -దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు జారీ చేయండి**
**అందాల భామలకు సమయం ఇచ్చే రేవంత్ రెడ్డి రైతులకొఱకు సమయం ఇవ్వరా**
**మంత్రి సితక్క, పొంగులేటి మీరు ఉండి ప్రయోజనం ఏంటి**
**బార్డర్ లోపల ఉన్న సైనికులు రైతులు వారి పొట్టకొట్టకండి**
**"ఆపరేషన్ పోడు భూముల కొరకు పట్టాలు" అనే నినాదంతో ఉద్యమిస్తాం.**
**కొనప్ప , ఆర్ఎస్పీ కి ధన్యవాదాలు.**



(స్టేట్ బ్యూరో)కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, జూన్,11, మెదక్ టుడే న్యూస్: వివరాల్లోకి వెళ్తే కొమురం భీం అసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి మండలం , దిందా గ్రామాల్లో రైతులు వారి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చేస్తున్న పోరాటానికి సెల్యూట్ చేయాల్సిందే.అధికారంలో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ పోడు రైతులకు న్యాయం చెయ్యడం లేదు ఎందుకని సూరన్న ప్రశ్నించారు.దున్నేవాడిదే భూమి అని నాడు కొమురం భీం. భూ పోరాటం చెయ్యడం జరిగింది.సాక్షాత్తు కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా అని పేరు ఉన్నప్పటికీ ఇక్కడ ఆదివాసీ గిరిజనులకు న్యాయం జరగడం లేదు.దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో అటవీ అధికారులు మొక్కలు నాటడం ఏమిటి ?ఇప్పుడిప్పుడు అడవులను నరికి సాగు చేసుకుంటున్న భూములు కావు కదా అలాంటప్పుడు రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రైతులపేరిట శాపంగా ఎందుకు మారుతుందో సమాధానం చెప్పాలి.రైతులకు రైతు కూలీలకు అండగా ఉంటాము అని చెప్పిన ముఖ్యమంత్రి ప్రస్తుతం కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లాలో జరుగుతున్న పోడు భూముల రైతులకు ఎం సమాధానం చెప్తారు ?ప్రతిపక్షంలో ఉన్న కొనేరు కొనప్ప , ఆర్ఎస్పీ మాత్రం పోడు భూముల రక్షణకోరకు పోరాటం చేస్తున్నారు.గెలిచిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు ఇస్తాను చెప్పి ఇప్పుడు కనీసం రైతుల పోరాటనికి మద్దతు కూడా తెలపకుండా చేతులెత్తేశారు.వర్షాకాలం సమీపిస్తున్నవేళా రైతులను పొలలో వెళ్లకుండా అడ్డుకోవడం చాలా బాధాకరం పోడు భూముల కొరకు ప్రత్యక చట్టం తీసుకొని వచ్చి వాటికి పట్టాలు జారీచేసే పని ప్రభుత్వం త్వరగా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం.


ప్రస్తుతం ఉన్న అడవులను కాపాడుకుందాం గతంనుండి సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం దృష్టిసారించాలని కోరుకుంటున్నాం.కళ్లెదుట భూమి ఉన్న అందులో పంటలు వేయకుండా ఉద్యమాలు చేస్తున్న రైతుల బాధను పట్టించుకోండి.రాత్రణక పగలనక భూ పోరాటం చేస్తున్న రైతుకుటుంబాలకు పరిష్కరం చూపించండి.జోడెడ్ల లెక్క పనిచేస్తాం అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఎంపీ కూడా ఏదో నామమాత్రంగా రైతులకొఱకు నిలబడినట్లు ఉంది కాని రైతులకు దీటుగా ఉద్యమస్ఫూర్తి పాల్వాయి హరీష్ కు గేడెం నాగేష్ కు లేదని స్పష్టం అవుతోంది ప్రతిపక్ష నాయకులు అధికారపక్ష నాయకులు రాజకీయ స్వార్థంతో కాకుండా రైతుల సంక్షేమమే మొదటి ఎజెండాగా భావిస్తూ పోడు భూములకు పట్టాలు ఇచ్చేలా కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నాను.ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు లేకుండా ఇబ్బందులు పడుతుంటే కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లావాసులు ముఖ్యంగా దిందా గ్రామస్తులు మా భూమి మాకు కావాలి మమ్మల్ని ఇబ్బందిపెట్టకండి అంటూ పోరాటం చేస్తున్నారు.పలుమార్లు మంత్రి సితక్క గారికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ వారు రైతులకు అండగా నిలబడడం లేదు.యుద్ధావాతవరణాలు సంభవిస్తున్నపుడు అత్యవసరంగా కేబినెట్ మీటింగ్లు పెట్టడం, అందాలభామలకొఱకు బడ్జెట్లు కేటాయించడం, పదులసార్లు ఢిల్లీ వెళ్లి చక్కర్లు కొట్టడం చేస్తున్నారు కానీ ఇక్కడున్న రైతుల కొరకు కనీసం ఒక్క నిమిషం కూడా ముఖ్యమంత్రి,మినిస్టర్లు, ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడడం లేదు.దిందా గ్రామంలో కూడా యుద్ధ వాతావరణం ఏర్పడింది అటవీ అధికారులకు మరియు రైతులకు మధ్యలో యుద్ధ వాతావరణం ఏర్పడింది.రైతుల ఆకలికి రైతుల భూముల మధ్య యుద్ధవాతవరణం ఏర్పడింది.బార్డర్ లో ఉన్న సైనికులు దేశ సేవకులు అయితే బార్డర్ లోపల ఉన్న రైతులు కూడా దేశ సేవకులే.దయచేసి పోడు భూముల కొరకు పోరాటం చేస్తున్న రైతులను దర్శించి ఏమాత్రం ఆలోచన చెయ్యకుండా వెంటనే అత్యవసరం సమావేశం ఏర్పాటుచేసి వెంటనే పోడు రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలని సూరన్న అనే నేను డిమాండ్ చేస్తున్నాను.లేనట్లయితే రైతులకు మద్దతుగా ఆనాడు కొమురం భీమ్ పోరాటం చేసినట్లు నెడు కూడా పోరాటం చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి
## బిజెపి మండల అధ్యక్షుడు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి



చేగుంట జూన్ 11 మెదక్ టుడే న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఎర్పడి 18 నెలలు కావస్తున్నా గ్రామ పంచాయతీ లకు నిదులు విడుదల చేయక పోవడం ప్రభుత్వ వైపల్యం మే కారణం అమలు కాని ఉచిత పథకాలను ప్రవేశపెట్టి గ్రామ పంచాయతీ లకు నిదులు విడుదల చేయక పంచాయతీ కార్యదర్శులకు శాపంగా మారింది అప్పులు చేస్తు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఊరురా సోనియా గాంధీ విగ్రహాలు పెడుతానన్న ముఖ్యమంత్రి కి పంచాయతీ లకు నిదులు ఇయ్యాల నే సోయి లేక పాయే ఇప్పుడు వర్షాకాలంలో అంటు వ్యాదులు సోక కుండా ఉండాలంటే గ్రామమంతా శుబ్రంగా ఉండాలి ఈపని చేసే పారిశుద్ధ్య కార్మికుల కు నేల నేల జీతాలు రాక వాల్లు ఇబ్బందులు పడుతున్నారు గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ల డిజిల్ బిల్లు లు రాక పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ తాళం చెవి లు మండల అభివృద్ధి అధికారి కి అప్ప చేప్పినారు తెల్లవారితే గ్రామాలలో చెత్త తో నిండి పోతాయి అంటు వ్యాదులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి ఇప్పటి కన్నా పంచాయతీ లకు నిదులు విడుదల చేయాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున దర్నాలు రాస్తారోకో లు చేపడుతామని చేగుంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గా ఎచ్చరిస్తున్నాము మండల పార్టీ అధ్యక్షుడు దొంత్తిరెడ్డి ఎల్లారెడ్డి కుమ్మరి నర్సింలు జూకంటి శోభన్ బక్క సాయిబాబా వేణుగౌడ్ భూపాల్ రెడ్డి యాదగిరి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ
## చేసిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



చేగుంట జూన్ 11 మెదక్ టుడే న్యూస్– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నిర్మాణంలో భాగంగా దుబ్బాకనియోజకవర్గంలోని చేగుంట మండలం వడియారం గ్రామంలో 32 మంది నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు బుధవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డిపంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో చేగుంట మండల్ పార్టీ అధ్యక్షుడు వద్ద నవీన్ కుమార్,దుబ్బాక యువజన అధ్యక్షులు ఉస్మాముద్దీన్,దుబ్బాక యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంకన్నగారి సాయికుమార్ గౌడ్, నదీమ్,వెంగళరావు ఆగమయ్య, గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్,బండారి పోచయ్య ,రాజ్ పటేల్ ,సిరిగిరి ఏల్లం, ఇందిరమ్మ. కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్


**-బిఆర్ఎస్ అంటేనే బంధిపోటు రాష్ట్ర సమితి**
**-తెలంగాణ ను అప్పుల కుప్పగా మార్చిందే కేసీఆర్**
**-కెసిఆర్ ది 420 ఫ్యామిలీ**
**-తెలంగాణ లో దోచుకున్నదంతా కక్కిస్తాం**
**-సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం**
**-మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యం**
**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు**





మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు విమర్శించారు.జై బీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా మెదక్ లోని గోల్కొండ వీధిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా మహనీయుల విగ్రహాల ముందు నిరసన తెలిపారు. సందర్బంగా సునీత రావు మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహారిస్తోందని ఆరోపించారు.దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఎన్డియే సర్కార్ ఘోరంగా విఫలం అయిందన్నారు.భారత రాజ్యాంగాన్నే మార్చే కుట్ర కేంద్రంలోని మోడీ సర్కార్ చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది కేసీఆర్ అని, దానిని సరిచేసుకుంటూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.కాంగ్రెస్ వి 420 హామీలని కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని,కెసిఆర్ ఫ్యామిలీయే 420ఫ్యామిలీ ని ఘాటుగా విమర్శించారు. లిక్కర్ కేసులో జైలుకెళ్ళింది ఎమ్మెల్సీ, కెసిఆర్ కూతురు కవిత కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అంటేనే బందీ పోట్ల రాష్ట్ర సమితి అని సునీత రావు ఏద్దేవా చేశారు. పదేండ్ల లో బిఆర్ఎస్ పెద్దలు దోచుకున్నదంతా కక్కిస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని కొనియాడారు.సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని, ఇందుకు నిదర్శనం కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం, పిసిసి పదవులే నిదర్శనమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలు వేస్తామన్నారు.రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారులంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.గడప గడప కు ప్రభుత్వ పథకాలు చేరేలా మహిళా కాంగ్రెస్ కార్యకర్త కృషిచేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులను కలిసి సన్నబియ్యం అమలు తీరును తెలుసుకొని అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరికాల అనుసూర్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని,జిల్లా నాయకులు ముక్తా బాయి, అరుణ, కమల, స్వరూప, స్వప్న, అయితార%శీ% మల్లేశ్వరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు
## అందించేందుకు సిద్ధంగా ఉన్న యూనిఫామ్స్




చేగుంట జూన్ 11 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలంలోని 38 ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 4746 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాధికారి నీరజ తెలిపారు.చేగుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ కుట్టించి మండల విద్యాధికారి నీరజకు ఐకెపి ఎపిఎం లక్ష్మి నరసమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి నరసింహతో పాటు సీసీలు స్వామి, శ్వేత, రామస్వామి, అంజ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడిబాట విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూల బాట జిల్లా కలెక్టర్

**బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలి**
**ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో నైపుణ్యం గల గుణాత్మక విద్య**
**కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక కల్పన**
**ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను సుదీర్ఘంగా వివరించిన కలెక్టర్**
**బడిబాట కార్యక్రమంలో భాగంగా మంభోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి, ఆవుసులపల్లి ప్రాథమికొన్నత పాఠశాల వరకు (10 కిలోమీటర్లు)..10 కె రిలే వాకింగ్**
**ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**ఆవుసులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం పై సమావేశం నిర్వహించిన కలెక్టర్ది**






మెదక్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి ప్రభుత్వ బడిబాట విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూల బాట అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మంభోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి, ఆవుసులపల్లి ప్రాథమికొన్నత పాఠశాల వరకు (10 కిలోమీటర్లు)..10 కె రిలే వాకింగ్ సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,సంబంధిత ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మెదక్ పట్టణ యువత , పోలీస్ యంత్రాంగంతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ బడిబాట కార్యక్రమం 10 కె రిలే వాక్ కార్యక్రమాన్ని మంబోజి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ జెండా ఊపి ప్రారంభించారు.ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా, చేపట్టిన బడిబాట కార్యక్రమ 10 కె రిలే వాక్ ఉత్సాహభరితంగా ప్రభుత్వ విద్యా విధానాల వివరాలను ఉపాధ్యాయులు జిల్లా అధికారుల యువత లిబాలల చదువు భవితకు వెలుగు,లి ప్రభుత్వ బడిలో చేరండి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి,లి మన పాఠశాల మన అందరి పాఠశాల, సరికొత్త నినాదాలతో పురవీధులు మారుమోగాయి.ఈ బడిబాట కార్యక్రమం 10 కె రిలే వాకింగ్ సంబంధించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో సరికొత్త సాంకేతిక విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మంచి మౌలిక వసతులు కల్పించడం జరిగిందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడం కోసం ఈ అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు.వినూత్న విద్యా విధానాలతో సరికొత్త ఆలోచనలతో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని దానికి అనుగుణంగా జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలో పాఠశాలకు వెళ్లనీ విద్యార్థులు ఎవరూ ఉండకూడదనే ఉద్దేశం కొద్దీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.స్థానికంగా ఉన్న అంగన్వాడీ టీచర్, జిల్లాలో పాఠశాలకు వెళ్లనీ విద్యార్థులు ఎవరు ఉండకూడదనే ఉద్దేశం కొద్దీ నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు ...ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారని. తమ పాఠశాలలోని ప్రత్యేకత లను తెలుపుతూ కరపత్రాలను రూపొందించి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రచార కార్యక్ర మాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.

అనంతరం ఆవుసులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా వివరించి. విద్యార్థుల నమోదును పత్రాలను కలెక్టర్ స్వయంగా అందించారు ఈ కార్యక్రమంలో , ఇతర జిల్లా అధికారులు,ఉపాధ్యాయులు,పీఈటీలు, విద్యార్థులుపాల్గొన్నారు..

## నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల
## పదాధికారులకు శిక్షణ కార్యక్రమం





చేగుంట జూన్ 11 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో గ్రామ సంఘాలకు నూతనంగా ఎన్నికైన పదాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిది :గా డిఆర్డిఓ శ్రీనివాసరావు హాజరై పలు సూచన సలహాలు తెలియజేశారు.సంఘాలను ఏ విధంగా అభివృద్ధి పరచుకోవాలి, కనీసం నెలకు 20 నుండి 30 వేల రూపాయల వరకు ఏ విధంగా ఆదాయం పొందాలి, పలు అంశాలపై సీఆర్పీలు వారికి అవగాహన కల్పించారు.అనంతరం ఐకెపి కార్యాలయ ఆవరణలో నా మొక్క నా బాధ్యత భాగంగా మొక్కలు నాటారు, ఈ సందర్భంగా డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పదాధికారుల వారి కాలపరిమితి దాదాపు మూడు సంవత్సరాలు ఉంటుందని మూడు సంవత్సరాల కాలంలో సంఘాలు ఆర్థిక అభివృద్ధి ఏ విధంగా సాధించాలి, సామాజిక అభివృద్ధి ఏ విధంగా చేయాలని అంశాలపై వారికి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు, ప్రభుత్వం అమలు చేసే సామాజిక కార్యక్రమాలు అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి వంటి వాటిపై కూడా వారికి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిపిఎం జాన్ కెనడి, ఏపీఎం లక్ష్మీనరసమ్మ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, సీఆర్పీలు శోభ, అనురాధ, సీసీలు రామస్వామి, గడ్డం స్వామి, శ్వేత, అంజ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# భూభారతి ఆర్. వో. ఆర్ చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు.




మెదక్ రూలర్ జూన్ 12 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి బుధవారం భూభారతి రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు మెదక్ ఆర్డీవో రమాదేవి మెదక్ మండలం ముక్త భూపతిపురం గ్రామంలో ను సందర్శించి రెవిన్యూ సదస్సును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ రైతులు దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు.దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు.రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ నిర్వహించాలన్నారు.ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు.దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు.ఈ సదస్సులో మండల తాసిల్దార్ లక్ష్మణ్ బాబు గ్రామపంచాయతీ సెక్రటరీ రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన బిల్లుల కోసం వంట కార్మికులు ఆందోళన




చేగుంట జూ న్ 11 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండల కేంద్రంలో గల వివిధ స్కూల్లో వంట వన్దే వారు ఈరోజు చేగుంట ఎంఈఓ ఆఫీస్ దగ్గర సిఐటియు బాలమణి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగినది. సి ఐ టు యు బాలమణి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం కింద వివిధ స్కూళ్లలో వంట వండుతున్న వారికి ఇప్పటివరకు బిల్లులు సరిగా చెల్లించడం లేదు మరి రేపటి నుండి స్కూలు స్టార్ట్ అవుతున్నాయి వీరి దగ్గర డబ్బులు లేవు వీరు ఎలా తెచ్చి వండుతారు ప్రభుత్వ అధికారులు అప్పుడప్పుడు వచ్చి పిల్లలకు మంచి భోజనం రుచికరమైన భోజనము పెట్టాలని చెబుతారు కానీ వీరికి బిల్లులు చెల్లించడం లేదు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వము విఫలం అయిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే వీర్పు బిల్లును ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు

మెదక్ టుడే
MEDAK TODAY



# పీఎం కిసాన్‌కు మోక్షమెప్పుడో

## 2018 డిసెంబర్ తర్వాత రెండోసారి అవకాశం ఇవ్వని కేంద్రం



**హుజూరాబాద్, జూన్ 11 :** వ్యవసాయంలో రైతులకు సాయం చేయాలనే ఉద్దేశంతో పంట పెట్టబడి సాయంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10మే 2018న రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. కాగా దీనిననుసరించి కేంద్రప్రభుత్వం రైతులకు పెట్టుబడి కింద డిసెంబర్ 2018న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ప్రారంభించింది. అయితే రైతుబంధు పథకానికి కిషాన్ సమ్మాన్ యోజన పథకం నక్కకు నాగలోకానికి తేడా లాగా ఉంది.రైతుబందు పథకం అమలైనప్పటినుంచి కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు కూడా ఈ పథకం వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ వస్తుండగా కేంద్రం మాత్రం పథకం ప్రారంభమైనా తర్వాత దరఖాస్తుకు ఇచ్చిన అవకాశమే కాగా మళ్లీ ఇప్పటివరకు కొత్తగా భూమి కొనుగోలు చేసిన రైతులకు ఇవ్వలేదు మళ్లీ అవకాశం వచ్చేదెన్నడో..?ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం దరఖాస్తుకు మళ్లీ అవకాశమెప్పుడని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుబందు పథకం దరఖాస్తుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతియోట ఆగస్టు, డిసెంబర్ లో కొత్తగా పట్టేదారు పాసుబుక్కులను పొందిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తుండగా కేంద్రప్రభుత్వం మాత్రం పథకం ప్రారంభమైనా తర్వాత ఇచ్చిన అవకాశమే కాగా మరోసారి రైతలు దరఖాస్తు చేసుకొనేందుకు వీలుకల్పించలేదు. పీఎం కిషాన్ పథకం వర్తింపుకు ఫిబ్రవరి 1, 2019 వరకు పట్టేదారు పాసుబుక్కులు పొందిన రైతులు కాగా ఆతర్వాత కొత్తగా పట్టేదారు పాసుబుక్కులు పొందిన రైతులకు కేంద్రం దరఖాస్తు చేసుకొనేందుకు మరల అవకాశం ఇవ్వలేదు.డివిజన్లో 5వేల4వందల మంది రైతులకు లబ్ధి పట్టేదారు పాసుబుక్కు ఉన్న ప్రతీ రైతుకు ప్రతీ ఎకరానికి రైతుబందు పథకం అమలయ్యేందుకు కేసీఆర్ నిబందనలో రూపొందించగా, పీఎం కిసాన్ పథకం ఒక ఇంట్లో ఎంత మందికి పట్టేదారు పాసుబుక్కు ఉన్న ఒకరికే ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఇదొక్కటే కాకుండా ఇంకా పీఎం కిసాన్ కు కోతలు పెట్టేందుకు అనేక కొర్రీల నిబందనలున్నాయి. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకానికి డివిజన్లో ఫిబ్రవరి 1, 2019 తర్వాత నుంచి ఇప్పటివరకు కొత్తగా భూములు కొనుగోలు చేసి పట్టేదారు పాసుబుక్కు పొందిన రైతులు 5వేల4వందల మంది ఉన్నారు. భూమితో సంబంధం లేకుండా నియమనిబంధనలకు లోబడి ఉన్న రైతులకు కేంద్రం పెట్టుబడి సాయం క్రింద ప్రతియేటా ప్రతీ దఫాకు రూ.2వేలచొప్పున మూడు దఫాలుగా అందిస్తుండగా%ా% ఇప్పటివరకు 19దఫాలుగా రైతుల ఖాతాల్లో పీఎం కిషాన్ డబ్బులను కేంద్రం జమచేసింది. డివిజన్లో రైతుబందు (భరోసా) పథకం 56వేల974మంది రైతులు లబ్ధి పొందుతుండగా, పీఎం. కిషాన్. పథకం కేవలం 35వేల 672మంది రైతులకు కేంద్రం వర్తింపజేస్తుంది.నేను రెండేళ్ల క్రితం 35 గుంటల భూమిని గ్రామంలో కొనుగోలు చేశాను. రాష్ట్రం పెట్టుబడి క్రింద ఇచ్చే రైతుబందు (భరోసా) పథకం డబ్బులు ఖాతలో జమఅవుతున్నాయి. పీఎం కిసాన్‌కు అమలుకు కేంద్రం మరోసారి అవకాశమివ్వాలి. కేసీఆర్ రైతుబంధు మాదిరిగా పీఎం కిషాన్ నిరంతర పక్రియ ఉండేలా చూడాలి.రైతుబందు లెక్క పీఎం కిషాన్ పథకం ప్రతీ రైతుకు వర్తింపజేయాలి. మా నాయన వారసత్వంగా నాకు గ్రామంలో కొంత వ్యవసాయభూమి సంక్రమించిం మూడేండ్లు దాటుతోంది. అయిన ఇప్పటివరకు కేంద్రం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదు.

# తెలుగు తల్లి ఫ్లై ఓవర్‌పై ఫొటో జర్నలిస్టులను అడ్డుకున్న పోలీసులు



**హైదరాబాద్ :** బీఆర్కే భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ విచారిస్తున్న సంగతి తెలిసిందే. ఉదయం 11.30 గంటలకు కేసీఆర్ విచారణ ప్రారంభమైంది. ఇక కేసీఆర్ విచారణకు రావడంతో.. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి.. మీడియా ప్రతినిధులను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పైకి కొంత మంది ఫొటో జర్నలిస్టులు వెళ్లి.. బీఆర్కే భవన్ ముందున్న పరిస్థితిని కవరేజ్ చేసేందుకు వెళ్లారు. ఫొటోలు తీస్తుండగా.. ఫ్లై ఓవర్‌పై ఉన్న పోలీసు ఉన్నతాధికారులు, కానిస్టేబుళ్లు.. జర్నలిస్టులను అడ్డుకున్నారు. ఇక్కడ్నుంచి ఫొటోలు తీయొద్దని ఫొటో జర్నలిస్టులను ఆదేశించారు. ఫొటోలు తీస్తే తప్పేంటని జర్నలిస్టులు ప్రశ్నించగా.. వారిపట్ల దురుసుగా ప్రవర్తించారు. పోలీసుల తీరుపై ఫొటో జర్నలిస్టులు మండిపడ్డారు.

# చండీ హోమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**హుస్నాబాద్ టౌన్ :** హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో చండీ హోమం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఎల్లమ్మ జాతర ఉత్సవాల ముగింపులో భాగంగా అమ్మవారికి కట్టిన బాసింగాలను స్థానిక గౌడ కులస్తుల సమక్షంలో ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో ఆలయంలో సమర్పించారు.జాతర ముగింపు బుధవారం కావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడం కనిపించింది. భక్తులు అమ్మవారికి పట్నం వేసి ఒడిబియ్యం, చీరసారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అందరినీ సురక్షితంగా కాపాడాలంటూ అమ్మవారిని వేడుకున్నారు.ఆలయ ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దంపతులు చండీ హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. హుస్నాబాద్, కొత్తకొండ, భద్రకాళి దేవస్థానంకు సంబంధించిన అర్చకులు ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

# వాల్మీకి స్కామ్ బెల్లారీ ఎంపీ, ఎమ్మెల్యేలపై ఈడీ సోదాలు

**న్యూఢిల్లీ:** కర్నాటకలోని బల్లారి జిల్లాలో ఇవాళ ఈడీ సోదాలు జరిగాయి. వాల్మీకీ స్కామ్‌తో లింకున్న కేసులో తనిఖీలు చేపట్టారు. బల్లారీ ఎంపీ ఈ. తుకారాం, బల్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, కంప్లి ఎమ్మెల్యే జేఎన్ గణేశ్, బల్లారి రూరల్ ఎమ్మెల్యే బీ నాగేంద్ర సన్నిహితుడు గోవర్దన్ రెడ్డి ఇండ్లల్లో ఈడీ సోదాలు చేపట్టింది. కర్నాటక మహర్షి వాల్మీకీ ఎస్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్ అకౌంట్ల నుంచి కోట్ల నిధులను అక్రమ రీతిలో ఫేక్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి .కర్నాటక పోలీసులు, సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీ ల్యాండరింగ్ కేసును నమోదు చేసి విచారణ చేపట్టారు.



వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్‌ను 2006లో ప్రారంభించారు. ఎస్టీ వర్గీయులను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆ సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. వాల్మీకి నిధుల్ని బెల్లారీ నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికల కోసం వాడుకున్నట్లు ఈడీ ఆరోపణ చేసింది.

# 50 నిమిషాల పాటు కొనసాగిన కేసీఆర్ విచారణ



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. కేసీఆర్‌ను 50 నిమిషాల పాటు విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కమిషన్‌కు కేసీఆర్ నివేదిక ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కూడా కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు. కమిషన్ అడిగిన ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సహా నివేదిక సమర్పించారు కేసీఆర్ విచారణ అనంతరం బయటకు వచ్చిన కేసీఆర్ నేరుగా తన కారులో ఎక్కి కూర్చున్నారు. అనంతరం అక్కడున్న పార్టీ శ్రేణులకు కేసీఆర్ అభివాదం చేశారు. కేసీఆర్ కారులోనే హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఇక కేసీఆర్ బయటకు రాగానే జై కేసీఆర్.. జై తెలంగాణ అని పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.ఇక ఉదయం 9.30 గంటల సమయంలో ఎర్రవల్లి నుంచి కేసీఆర్ హైదరాబాద్‌కు బయల్దేరారు. సరిగ్గా ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ మధుసూద నాచారి, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పద్మారావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహముద్ అలీ బీఆర్కే భవన్‌లోకి వెళ్లారు.

# బీఆర్‌కే భవన్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు వేల సంఖ్యలో లాఠీలు

**హైదరాబాద్ :** బీఆర్కే భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అటు సచివాలయం వైపు, ఇటు లిబర్టీ వైపు, ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వైపు వేలాది మంది పోలీసులు మోహరించారు. పోలీసులు మోహరించడమే కాదు.. వారి చేతుల్లో వందలాది లాఠీలు ఉన్నాయి. ఇక బీఆర్కే భవన్ పరిసర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ దారులను మూసివేయడంతో.. ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఇక కేసీఆర్‌కు మద్దతు తెలిపేందుకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్కే భవన్ వద్దకు తరలివచ్చారు. కేసీఆర్‌కు మద్దతుగా జై కేసీఆర్.. జై తెలంగాణ అని నినాదాలు చేశారు. దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి



నినాదాలు చేసి.. రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.మొత్తంగా బీఆర్కే భవన్ పరిసరాలు పోలీసులతో మోహరించడంతో.. పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్‌గా ఉద్యోగాలకు వెళ్లే వారికి కూడా ఇబ్బందులు సృష్టిస్తున్నారు పోలీసులు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు.

# ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసిన వారిని.. భయపెడుతున్న టెకీ.. పక్కా ఆధారాలతో పోలీసులకు పట్టిస్తూ




**హైదరాబాద్ :** రోజురోజుకూ పెరిగిపోతున్న వాహనాల వల్ల ఎన్ని రోడ్లు ఉన్నా సరిపోవడం లేదు. దీంతో ట్రాఫిక్ కష్టాలు ఎక్కువ అవుతున్నాయి. ఈ సమస్యకు తోడు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడేవారు కోకోల్లలు. ఫలితంగా పట్టణవాసులకు ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. ఇలాంటి ఉల్లంఘనలు రోజు చాలా మంది చూస్తున్నా.. ఎవరికి పట్టనట్లు తమ పని తాము చూసుకుంటారు. కానీ కొందరు అలా కాదు. సమాజ స్పృహతో ఎదుటివారికి ఇబ్బంది కాకుండా ఉంటారు. సమాజం కోసం తమకు చేతనైనంత చేస్తారు. అలాంటి కోవకు చెందిన ఓ టెకీ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారి భరతం పడుతున్నాడు. బాడీ కెమెరా ధరించి పక్కా ఆధారాలతో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిని పోలీసులకు పట్టిస్తున్నాడు. దీంతో అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. 25 ఏళ్ల లోకేంద్ర సింగ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. అయితే అతడికి ఓ అలవాటు ఉంది. ప్రతిరోజు అందరూ రెడీ అయ్యి.. ఐడీ కార్డు వేసుకుని ఆఫీసుకు వెళ్తారు. అయితే ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు లోకేంద్ర సింగ్ కూడా అందరిలాగే ఐడీ కార్డుతో పాటు.. బాడీ కెమెరా కూడా ధరిస్తాడు. ఆఫీస్‌కు వెళుతున్న సమయంలో వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్నారా లేదా అని చెక్ చేస్తాడు. అనంతరం తన కెమెరా ఫుటేజీ చెక్ చేసి.. ఎవరైనా రూల్స్ పాటించకపోతే ఆ ఆధారాలను పోలీసులకు పంపిస్తాడు. ఇలా ఇప్పటివరకు 3000 ఉల్లంఘనలను లోకేంద్ర సింగ్ రిపోర్ట్ చేశాడు.రాంగ్ పార్కింగ్, ప్రమాదకర డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను చిత్రీకరించి ట్రాఫిక్ పోలీసులకు అందిస్తాడు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చిన లోకేంద్ర.. ఇక్కడ ట్రాఫిక్ రూల్స్‌ను చాలా మంది అతిక్రమిస్తుండం గమనించాడు. అందుకే బాడీ కెమెరాతో ట్రాఫిక్ ఉల్లంఘన పాల్పడుతున్నవారి భరతం పడుతున్నాడు.పాఠశాల రోజుల నుంచే తనకు ట్రాఫిక్ ఎడ్యుకేషన్‌పై ఆసక్తి ఏర్పడిందని తెలిపాడు లోకేంద్ర. "రోడ్ సేఫ్టీలో ట్రాఫిక్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మానవ తప్పిదాల వల్లనే 80 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మన రోడ్లపై సురక్షితమైన వాతావరణం కల్పించాలంటే.. డ్రైవర్లు, పాదచారులు అని తేడాలేకుండా.. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ ఎడ్యుకేషన్ సేఫ్టీ రూల్స్‌ను పాటించాలి." అని లోకేంద్ర సింగ్ సూచించాడు.పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ పాఠాలు..బాడీ కెమెరాతో మాత్రమే కాకుండా విద్యా సంస్థలను సందర్శించి రోడ్ సేఫ్టీపై అవగాహన పాఠాలు చెబుతుంటానని లోకేంద్ర తెలిపాడు. పిల్లలకు బలమైన సివిక్ సెన్స్ అలవాటు అయ్యేందుకు ఇది సహాయపడుతుందన్నాడు.

# కేసీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు"

**చెన్నూర్ :** కాళేశ్వరం కమిషన్ విచారణ కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా మద్దతుగా చెన్నూరు నుంచి బీఆర్ఎస్ నాయకులు (బుధవారం హైదరాబాద్‌కుతరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎన్ని ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజల బాగు కోసమే తపిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. హైదరాబాద్ కు తరలి



వెళ్లిన వారిలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి , మాజీ కౌన్సిలర్ రేవెల్లి మహేష్ ఇతర నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈవో జమదగ్ని




**కీసర, జూన్ 11 :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కీసర మండల విద్యాధికారి జమదగ్ని తెలిపారు. అందుకు తల్లిదండ్రులందరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్‌కు సహకరించాలని జమదగ్ని కోరారు. కీసర మండలంలోని వన్నీగూడ, కీసర, కీసరదాయరలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాధికారి జమదగ్ని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా మౌళిక వసతి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని, తరగతి గదులతోపాటు క్వాలిటీ ఉపాధ్యాయులున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పిస్తే భవిష్యత్‌లో మంచి ప్రయోజకులు అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ముత్యం, స్వామి, గోపాల్, కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలో బడిబాట..మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 11 : ప్రభుత్వ బడులలో నాణ్యమైన చదువు ఉంటుందని మండల విద్యాధికారి జమదగ్ని పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి, బర్సిగూడ తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని, సర్కార్ బడులలో వసతులను వివరించారు. సర్కార్ బడులలో చేర్పించాలని టీచర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్ పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి : బేజాడి కుమార్

**ఆలేరు టౌన్, జూన్ 11 :** పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధిక శాతం విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలకు రావడానికి ఉపయోగించే బస్సు పాస్ చార్జీలను పెంచి, ఆర్థిక భారం వేయడమంటే విద్యార్థులను విద్యకి దూరం చేయడమే అన్నారు. మహాలక్ష్మి పథకం మహిళ కనబడడం లేదా అని ప్రశ్నించా రు.అధికారం లోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా



కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థులపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. పెంచిన బస్సు పాస్ చార్జీలను తక్షణమే తగ్గించి, విద్యార్థుల oదరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ డిమాండ్ పేర్కొన్నారు.

## ఆహ్వానించి.. పూలమాల వేసి.. చెంపచెల్లుమనిపించాడు..

# యూపీ నేతపై కార్యకర్త దాడి

**జౌన్‌పుర్:** ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పుర్ జిల్లాలో సుహల్‌దేవ్ స్వాభిమాన్ పార్టీ నేతపై కార్యకర్త వెరైటీ రీతిలో విరుచుకుపడ్డాడు. తొలుత ఆ నేత గురించి గొప్పగా మాట్లాడి, ఆ తర్వాత అతని మెడలో దండ వేసి, ఆ తర్వాత అతని చెంపై తీవ్ర స్థాయిలో కొట్టాడు. ఈ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది.వివరాల్లోకి వెళ్తే.. ఆషాపూర్ గ్రామంలో మహారాజ్ సుహల్‌దేవ్ విక్టరీ డే నిర్వహించారు. ఎస్ఎస్పీ జాతీయ అధ్యక్షుడు మహేంద్ర రాజ్‌భర్‌ను ఆ కార్యక్రమానికి ఆహ్వానించారు. జఫ్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజ్‌భర్ వర్గ ప్రజలు అధిక సంఖ్యలో ఉంటారు. అక్కడ రాజ్‌భర్ విగ్రహాన్ని స్థాపించేందుకు భూమి పూజ నిర్వహించారు. దాని కోసం మహేంద్రను చీఫ్ గెస్ట్‌గా ఆహ్వానించారు.అయితే పార్టీ




కార్యకర్త బ్రిజేశ్ రాజ్‌భర్.. ఆ కార్యక్రమంలో తొలుత మహేంద్ర మెడలో పూలమాల వేశారు. ఆ వెంటనే అతను మహేంద్రపై దాడి చేశాడు. చెంప చెల్లుమనిపించాడు. యూపీలో ఓ పార్టీ నేతపై కార్యకర్త దాడి చేశాడు. స్టేజ్‌మీదకు ఆహ్వానించి, పూలమాల వేసి. ఆ తర్వాత అతనిపై అటాక్ చేశాడు. ఈ ఘటన జౌన్‌పుర్ జిల్లాలో జరిగింది. ఆ వీడియో వైరల్ అవుతున్నది.తీవ్ర స్థాయిలో పంచ్‌లు విసిరాడు. జనం చూస్తుండగానే ఈ ఘటన జరిగింది.ఈ ఘటన పట్ల మహేంద్ర రాజ్‌భర్ స్పందించారు. యూపీ మంత్రి ఓం ప్రకాశ్ రాజ్‌భర్.. తనపై దాడి చేయించినట్లు ఆరోపించారు. కానీ ఈ ఘటనపై ఇప్పటి వరకు యూపీ మంత్రి స్పందన ఇవ్వలేదు. దాడి ఘటన తర్వాత జలాల్‌పుర్ పోలీసు స్టేషన్‌లో మహేంద్ర ఫిర్యాదు చేశారు.

# దిగ్బంధనంలో బీఆర్‌కే భవన్

## భారీగా పోలీసులు మోహరింపు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ నేపథ్యంలో బీఆర్‌కే భవన్‌ను పోలీసులు దిగ్బంధనం చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటు న్నారు. బీఆర్‌కే భవన్‌కు వచ్చే మూడు మార్గాలను పూర్తిగా మూసివేశారు. బీఆర్‌కే భవన్‌తో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు.కేసీఆర్‌కు మద్దతుగా



రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివస్తున్నారు. వచ్చిన కార్యకర్తలు ఎవరిని కూడా లోపలికి రాకుండా అడ్డుకుంటున్నారు. సర్కార్ వందల సంఖ్యలో పోలీసులు మోహరించి ఇక్కడ యుద్ధ వాతావరణ సృష్టిస్తుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పోలీసుల తీరుపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు.

# రాజా రఘువంశీ హత్యకు ముందు ఏం జరిగిందంటే

**ఇండోర్** రాజా రఘువంశీ హత్య ఇప్పుడు దేశమంతటా సంచలనంగా మారింది. హనీమూన్ పేరుతో భార్య అతడిని మేఘాలయకు తీసుకెళ్లి కిరాయి హంతకులతో హత్య చేయించింది. పెళ్లయిన 10 రోజులకే మే 20న రాజా రఘువంశీ, సోనమ్ దంపతులు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి హనీమూన్‌కు బయలుదేరారు.మే 23న మధ్యాహ్నం రాజా రఘువంశీ హత్యకు గురయ్యాడు. అయితే ఈ హత్య జరగడానికి ముందు జరిగిన కీలక పరిణామాలపై పోలీసులు ఆరా తీశారు. ఆ పరిణామాల ఆధారంగా కేసును పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. హత్యకు ముందు సోనమ్ దంపతలను కిరాయి హంతకులు ఎక్కడ కలిశారు..? ఎలా హత్య చేశారు..? అనే వివరాలను సేకరించారు.పోలీస్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. రాజా రఘువంశీ హత్యకు ముందు జరిగిన పరిణామాలు ఈ విధంగా ఉన్నాయి. మే 20న హనీమూన్ ట్రిప్‌లో భాగంగా ఇంటి నుంచి బయలుదేరిన రాజారఘువంశీ దంపతులు ముందుగా గువాహటిలో కామాఖ్య ఆలయానికి వెళ్లి, అక్కడి నుంచి మే 21న షిల్లాంగ్ చేరుకున్నారు. అదేరోజు ముగ్గురు కిరాయి హంతకులు ఆకాశ్, ఆనంద్, వికాస్ ఇండోర్ నుంచి వేర్వురు ట్రాన్స్‌పోర్ట్ మోడ్స్‌లో షిల్లాంగ్‌కు చేరారు. ఎవరూ గుర్తించకుండా ఉండటం కోసం ఇలా చేశారు. మే 23న రాజా రఘువంశీ, సోనమ్ దంపతులు చిరపుంజిలో ట్రెక్కింగ్‌కు బయలుదేరారు. అప్పటికే రెండు రోజులుగా వారిని అనుసరిస్తున్న ముగ్గురు కిరాయి హంతకులు రాజా రఘువంశీతో మాట కలిపారు. ఇండోర్‌లో వారివి చూసిన ముఖాలు కావడంతో రాజా వారితో కలిసిపోయారు. ఈ గుంపు అంతా కలిసి వెళ్తుండగా ఉదయం 10 గంటల సమయంలో స్థానిక గైడ్



ఆల్బర్ట్ వారిని పలకరించాడు. హిందీలో మాట్లాడుకుంటూ వెళు తున్న వాళ్లు గైడ్ సేవలు కావాలా అని ఆల్బర్ట్ అడుగగా.. అవసరం లేదని చెబుతూ వెళ్లిపోయారు. కొంచెం నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశానికి వెళ్లగానే రాజా రఘువంశీ భార్య సోనమ్ అలసట సాకుతో మెల్లగా నడుస్తూ వెనుకబడింది. హత్య కుట్ర తెలియని రాజా ఆ ముగ్గురితో మాట్లాడుతూ కొంత ముందుకు వెళ్లాడు. అదే అదునుగా భావించిన సోనమ్ 'అతడిని చంపేయండి' అని గట్టిగా అరిచింది. వెంటనే ముగ్గురూ దాడిచేసి రాజాను హతమార్చారు. ముందుగా ఒకరు రాజాపై దాడిచేయగా ఆ తర్వాత మిగిలిన ఇద్దరు కూడా అతడితో జతకలిశారు. పదునైన ఆయుధంతో తల ముందు, వెనుక నరికారు. ఆ తర్వాత మృతదేహాన్ని లోయలో పడేశారు. మృతదేహాన్ని లోయలో పడేయడంలో హంతకులకు సోనమ్ కూడా సహకరించింది.ఆ తర్వాత సోనమ్‌ను ట్యాక్సీ ఎక్కించి మాకడోక్ నుంచి షిల్లాంగ్ పంపించారు. సోనమ్ అక్కడి నుంచి రోడ్డు మార్గంలో గువాహటికి అక్కడి నుంచి రైలులో ఇండోర్‌కు వెళ్లింది. మిగతా ముగ్గురు నిందితులు కూడా మరో ట్యాక్సీలో గువాహటికి చేరుకుని, అక్కడి నుంచి వేర్వేరు రైళ్లలో ఇండోర్‌కు వెళ్లార అయితే సోనమ్ ప్రియుడు, హత్యకు ప్రధాన సూత్రధారి అయిన రాజ్ కుశ్వాహ మేఘాలయకు నేరుగా వెళ్లలేదు. ఇండోర్‌లోనే ఉండి అడుగడుగున సోనమ్‌కు, కిరాయి హంతకులకు మధ్య కోఆర్డినేట్ చేశాడు.

## దేశంలో 7,121కి పెరిగిన క్రియాశీల కేసులు

# 24 గంటల్లో ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ:** దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇక నిన్న ఒక్కరోజే 300కిపైగా కొత్త కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7 వేలు దాటింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల



నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది.

# ఈఈ నూనె శ్రీధర్ ఇళ్లల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, జూన్ 11 :** ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఇళ్లలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నది. ఇరిగేషన్ సీఏడీ డివిజన్ 8లో నూనె శ్రీధర్ విధులు నిర్వర్తిస్తు న్నారు. చొప్పదండిలోని ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయంలో శ్రీధర్ పని చేస్తున్నారు. ఇక ఆయనకు సంబంధించి 12 చోట్ల ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. ఇరిగేషన్ శాఖలో ప్రాజెక్టులు కట్టబెట్టి వందల కోట్లు సంపాది ంచారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.ఈ



నేపథ్యంలో హైదరాబాద్ సహా, కరీంనగర్, బెంగళూరులో సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. బెంగళూరులో నాలుగు చోట్ల, హైదరాబాదులో ఆరు చోట్ల తనిఖీలు జరుగుతున్నాయి. శ్రీధర్ కు సంబంధించిన బంధుమిత్రులు, కుమారుడుతో పాటు తన సన్నిహితుల ఇళ్లలో సోదాలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కరీంనగర్ లో శ్రీధర్ ను అదుపులో తీసుకొన్న ఏసీబీ హైదరాబాద్ తీసుకొస్తున్నట్లు సమాచారం.

# ప్రియురాలితో జల్సాలు సొంత ఇంట్లో దొంగతనం

## చేసిన యువకుడు అందరూ ఫంక్షన్‌కు వెళ్లడంతో

**వరంగల్,** జల్సాలు, ఈజీ మనీకి అలవాటు పడ్డ కొందరు యువతీయువకులు.. దారుణాలకు పాల్పడుతున్నారు. మన, పర బేధం లేకుండా.. మంచి, చెడు విచక్షణ కోల్పోయి నేరాలు చేస్తున్నారు. ఇక తాజాగా ఓ యువకుడు ప్రియురాలితో కలిసి జల్సాలు చేయడం కోసం ఎంతకు తెగించాడంటే.. ఏకంగా సొంతింటికే కన్నం వేశాడు. బంగారం, డబ్బులు మాయం చేశాడు. అయితే దొంగతనం చేసి తెచ్చిన బంగారాన్ని అమ్ముదామని భావించిన యువకుడికి పోలీసులు ఊహించని షాకిచ్చారు. అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడంతో ఇంటి దొంగ గుట్టురట్టయ్యింది. ఆ వివరాలు.. ఈ సంఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖిలా వరంగల్ పడమర కోటకు చెందిన ఆర్ఎంపీ గుర్రపు రామకృష్ణ ఇంట్లో మూడు రోజుల క్రితం అనగా జూన్ 8న ఆదివారం నాడు భారీ ఎత్తున చోరీ జరిగింది. 16 తులాలా బంగారాన్ని దోచుకెళ్లారు. రామకృష్ణ ఆదివారం నాడు హైదరాబాద్‌లో ఓ వివాహానికి హాజరవ్వడం కోసం ఇంటికి తాళం వేసి బయలుదేరాడు. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే సయమానికి తాళం పగులగొట్టి ఉంది.దీంతో రామకృష్ణకు షాక్ కొట్టినట్లు అయ్యింది. కారణం తన దగ్గర ఉన్న 16 తులాల బంగారాన్ని ఇంట్లోని బీరువాలో దాచి.. ఫంక్షన్‌కి వెళ్లాడు. ఇప్పుడు వచ్చి చూసేసరికి తాళం పగులకొట్టి ఉండటంతో అతడి గుండె ఆగినంత పనయ్యింది. ధైర్యం చేసి ఇంట్లోకి వెళ్లి చూస్తే




ఏముంది బీరువాలోని దాచిన బంగారం చోరీకి గురైనట్లు అర్థం అయ్యింది.వెంటనే రామకృష్ణ దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. రామకృష్ణ ఇంటికి వెళ్లి పరిశీలించారు. వేలి ముద్రలు సేకరించారు. ఆ తర్వాత దర్యాప్తులో పోభాగంగా పోలీసులు మంగళవారం నాడు ఫోర్టురోడ్ కూడలిలో వచ్చే వెహికల్స్‌ని చెక్ చేయసాగారు. అయతే పోలీసులు ఇలా వాహనాలను చెక్ చేస్తుండగా.. ఓ కుర్రాడు అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నం చేశాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఇంతకు పోలీసులు పట్టుకున్న ఆ కుర్రాడు ఎవరో కాదు.. స్వయాన గుర్రపు రామకృష్ణ కొడుకైన గుర్రపు జయంత్. ఇక అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. అసలు విషయం చెప్పాడు. వాళ్లింట్లో బంగారం దొంగతనం చేసింది తానే అని జయంత్ అంగీకరించాడు. అతడు వరంగల్‌లోని చైతన్య డిగ్రీ కాలేజీలో బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇక అదే కాలేజీలో చదువుతున్న ఓ యువతిని లవ్ చేశాడు. ఆమెతో కలిసి జల్సాలు చేయడం కోసం సొంత ఇంటికే జయంత్ కన్నం వేశానని అంగీకరి ంచాడు.అంతేకాక గతంలో వరంగల్‌లో డిగ్రీ చదువుతూనే.. హైదరాబాద్‌లో ఫుడ్ కోర్ట్ ప్రారంభించి.. నష్టాలపాలయ్యాడు. వాటిని తీర్చడం కోసం ఫ్రెండ్స్ దగ్గర అప్పులు చేశాడు. ఈ సమస్యల నుంచి బయటపడటం కోసం.. అలానే ప్రేయసితో కలిసి ఎంజాయ్ చేయాలని భావించి ఈ దొంగతనానికి ప్లాన్ చేశాడు. ఆదివారం ఇంట్లో వారంతా ఫంక్షన్‌కి వెళ్లడంతో బీరువాలో దాచిని 16 తులాల బంగారం దొంగతనం చేశాడు.ఆ తర్వాత దానిలో కొంత బంగారాన్ని కరిగించి అమ్మి నగదు చేసుకోవాలని భావించాడు. ఈ ప్రయత్నంలో ఉండగానే అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇక జయంత్ వద్ద నుంచి బంగారం, బైక్, మొబైల్ ఫోన్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఇంత త్వరగా కేసు ఛేధించిన పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు

## వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన..

## గులాబీ శ్రేణుల ప్లకార్డుల ప్రదర్శన

**మర్కూక్, జూన్ 11 :** కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. కేసీఆర్‌ను 50 నిమిషాలపాటు విచారించారు. కమిషన్‌కు కేసీఆర్ నివేదిక ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కూడా కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు



.కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్ విచారణ నేపథ్యంలో కేసీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు మర్కూక్ మండలం ఎర్రవల్లి ఫాంహౌజ్ వద్దకు బుధవారం ఉదయం ఆయా మండలాల నుండి చేరుకొని ప్లకార్డులను ప్రదర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినూత్నంగా ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు.కాళేశ్వరంపై కాంగ్రెస్ కన్ను, మేడిగడ్డపై రేవంత్ కుట్రలు, తెలంగాణ బతుకుచిత్రం కాళేశ్వరం లాంటి అక్షరాలతో కూడిన ప్లకార్డుల ప్రదర్శనతోపాటు వద్దురా నాయనా%ౌ%కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేసీఆర్ కాన్వాయ్‌ని అనుసరిస్తూ హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

## కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం చేస్తుంది ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 11 :** కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం చేస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎంక్వైరీ కమిషన్ పిలవడంతో ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు బీఆర్‌కే భవన్‌కు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు న్యాయ విచారణ కమిషన్ (జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్) ముందు హాజరై ధీటుగా సమాధానాలు చెబుతారని అన్నారు.ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశు రాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, రాము యాదవ్, ఏకే మురుగేష్ , అనిల్ కిషోర్ గౌడ్, అమిరుద్దీన్, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, లడ్డు నరేందర్ రెడ్డి, హేమంత్ పటేల్, శివ గౌడ్, చిందం శ్రీనివాస్, అరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు.కాగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ఇవాళ ముగిసిన విషయం తెలిసిందే. కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ 50 నిమిషాల పాటు విచారించారు.

## గొంతునొక్కి పిల్లల్ని చంపేందుకు తల్లి యత్నం..

## కుమార్తె మృతి, కుమారుడి పరిస్థితి విషమం

**లక్నో:** కన్న పిల్లలను చంపేందుకు తల్లి ప్రయత్నించింది. గొంతు నొక్కడంతో ఆరేళ్ల కుమార్తె మరణించింది. మూడేళ్ల కుమారుడి పరిస్థితి విషమంగా ఉన్నది.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్ జిల్లాలో ఈ సంఘటన జూన్ 9న సరోజ తన ఇద్దరు పిల్లలను కొట్టింది. భర్త సునీల్ ఆమెను అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో స్థానికులు జోక్యం చేసుకున్నారు. అయితే సోమవారం రాత్రి సరోజ మళ్లీ తన పిల్లలపై దాడి చేసింది. కొట్టడంతోపాటు వారి గొంతు నొక్కింది. ఈ నేపథ్యంలో ఆరేళ్ల కుమార్తె శాన్విని మరణించింది. మూడేళ్ల కుమారుడు కార్తీక్ గాయపడిన మూడేళ్ల బాలుడికి చికిత్స అందిస్తున్నారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. నిందితురాలైన మహిళను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మామ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి : డాక్టర్ భూక్యా నగేశ



**అర్వపల్లి, జూన్ 11 :** క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి, 2025 చివరి నాటికి వరకు భారతదేశం నుండి క్షయను పూర్తిగా నిర్మూలించాలని అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భూక్యా నగేశ్ కోరారు. బుధవారం మండలంలోని కుంచమర్తిలో టీబీ యాక్టివ్ కేసు నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎవరికైనా టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందన్నారు.ఏవరికైనా క్షయ లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశ కార్యకర్తలను, అరోగ్య సిబ్బందిని సంప్రదించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు స్థానిక సిబ్బంది వద్ద పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో అందించే మందులను వాడి వ్యాధిని అదుపులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ వీరయ్య , ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ నాగరాణి, ఆశ కార్యకర్త విజయ పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..